## క్లుప్తంగా

### ఎంపీటీసీకి బూచేపల్లి పరామర్శ



ఎంపీటీసీకి నమస్కరిస్తున్న శివప్రసాద్‌రెడ్డి

దర్శి: బండి వెలిగండ్ల ఎంపీటీసీ బండారు వెంకటమ్మ, భర్త వెంకటేశ్వర్లుకు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించిన వారిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మంచి వైద్యం అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

### రోటరీ సేవలు అభినందనీయం



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని దర్శి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాశీనాయన వృద్ధాశ్రమంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు దుప్పట్లు, చాపలు, బియ్యం పంపిణీ శివప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దాతృత్వంతో పేదలకు సాయం చేయడం అభినందనీయమని చెప్పారు. తాము చేసిన సాయంతో లేని వారు ఎంతో సంతోషంతో ఉంటారని, అదే మన తరతరాలకు పుణ్య ఫలమని చెప్పారు. రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు అలవల అంజిరెడ్డి, కార్యదర్శి మార్తల భాస్కర్ రెడ్డి, కోశాధికారి ఎదురు వెంకట నారాయణ రెడ్డి, డిస్ట్రిక్ట్ మెంబర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం భాషా, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, చెమిరెడ్డి రాజారెడ్డి, కేవీరెడ్డి, కర్నా భాస్కర్‌రెడ్డి, ఏరువ లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీను, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

### నేడు 'మన ఊరు మన శివన్న'

దర్శి: పట్టణ పరిధిలోని 18వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన శివన్న కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు కార్యాలయం ప్రతినిధి సందిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి ముండ్లమూరు మండలం నూజిళ్లపల్లి గ్రామ పంచాయతీలో ప్రచారం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

### ప్రశ్నే ప్రగతికి సోపానం

గిద్దలూరు రూరల్: ప్రశ్నే ప్రగతికి సోపానం అని జేవీవీ రాష్ట్ర నాయకులు పి.స్వరూపారెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ కళాయాత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సూర్య స్కూల్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సైన్సుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మూఢ నమ్మకాలను నమ్మకుండా ప్రగతి వైపు అడుగులు వేయాలనే ఉద్దేశంతోనే జేవీవీ పనిచేస్తోందన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ భూమా నరసింహారెడ్డి, డాక్టర్ జేవీ నారాయణ, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

### మందిరంలో ప్రత్యేక పూజలు

గిద్దలూరు రూరల్: రథసప్తమి సందర్భంగా పట్టణంలోని కుసుమ హరనాథస్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దంపతులు పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మందిరం అధ్యక్షుడు నటుకుల శ్రీనివాసులు, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ అధ్యక్షుడు గర్రె సత్యనారాయణ, సెక్రటరీ తుమ్మలపెంట సత్యనారాయణ పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

కొమరోలు: మూలమలుపు వద్ద లారీ, కారు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన అంకాలమ్మ దేవాలయం వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. వివరాలు.. మార్కాపురం నుంచి పోరుమామిళ్ల వైపుగా వెళ్తున్న లారీ, పోరుమామిళ్ల నుంచి బేస్త వారిపేట వైపుగా వెళ్తున్న కారును వేగంగా ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలయ్యాయి. వినోద్‌రెడ్డి, శశిధర్‌కు తీవ్రగాయాలు కాగా విజయ్, కార్తీక్, వంశీ, నాగూర్‌బాషాలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108లో గిద్దలూరు వైద్యశాలకు తరలించారు. తీవ్రగాయాలైన వినోద్ రెడ్డి, శశిధర్‌లను మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలించారు. స్థానిక ఎస్సై మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజాభిమానం పొందడం జగనన్నకే సాధ్యం



ప్రజలకు అభివాదం చేస్తున్న బూచేపల్లి, పక్కన వెంకాయమ్మ



మసీదులో ప్రార్థనలు చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: పార్టీలకతీతంగా పథకాలు అందించి ప్రజాభిమానం పొందడం ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. పడమర నాయుడుపాలెంలో మన ఊరు మన శివన్న కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు. పూలు చల్లుతూ గ్రామంలో హారతులిచ్చి ఆప్యాయతతో ఘన స్వాగతం పలికారు. మసీదు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గడపగడపలో వారి యోగ క్షేమాలు అడిగి తెలుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి నివాసంలోకి వెళ్లి పలకరించి మోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యండి.. శివప్రసాద్‌రెడ్డిని గెలిపించండని గడప గడపలో వైఎస్సార్ సీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమం కరపత్రాలు పంచి పెట్టారు. చిన్నారులకు అవసరమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 72 సెంట్ల స్థలాన్ని దివంగత మాజీ శాసన సభ్యుడు బూచేపల్లి సుబ్బారెడ్డి పేరున కొనుగోలు చేసి ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ తాము ప్రచారానికి వెళ్లిన ప్రతి వీధిలో స్థానికుల నుంచి మంచి స్పందన కనిపిస్తోందని తెలిపారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, సర్పంచ్ బొమ్మనబోయిన మహేష్, వైస్ ఎంపీపీ షేక్ కాశింబీ, గ్రామ నాయకులు బొమ్మనబోయిన చిన్న వెంకయ్య, బొమ్మినీడి చెంచయ్య, ఉప సర్పంచ్ అల్లా భక్షు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, మండల కన్వీనర్ సుబ్బయ్య, జెడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు మస్తాన్‌వలి, బాలయ్య, దేవదాసు, లాజర్, వెంకటేశ్వర్లు, బొర్రయ్య, యర్ర వెంకయ్య, లక్ష్మయ్య, శ్రీను, రాములు, నాగయ్య, మల్లికార్జున్, ఆంజనేయులు, అల్లబ, ఖాశింవలి, హుస్సేన్, సాయన్న, అంకారావు, వేణు, రవి, దేవదానం, పొట్టయ్య, రమేష్, బాలయేసు, శివయ్య, వీరగంథం కోటయ్య, నుసుం ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ బుల్లం వెంకట నరసయ్య, బొల్లి కొండయ్య, లింగారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గంగయ్య, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజయ్య, వెంకటనారాయణ, సురేష్, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, చెన్నారెడ్డి, రమేష్, సుబ్బారెడ్డి, సుబ్బారావు, చెంచయ్య, రోశయ్య పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

● వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి



వీరాంజనేయులు మృతదేహానికి నివాళులర్పిస్తున్న బూచేపల్లి

ముండ్లమూరు: వైఎస్సార్ సీపీ అభిమానులకు అన్నివేళలా అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండల కేంద్రం ముండ్లమూరు ఎస్సీ కాలనీ, పులిపాడు గ్రామాల్లో శుక్రవారం పలు కుటుంబాలను బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఓదార్చారు. ముండ్లమూరు ఎస్సీ కాలనీకి చెందిన కోంద్రు వీరాంజనేయులు మండలంలోని పోలవరం గ్రామ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్‌గా పని చేస్తూ గురువారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వీరాంజనేయులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి భార్య విజయలక్ష్మి, కుమారుడు జగదీష్, కుమార్తె త్రివేణిలను ఓదార్చి ధైర్యం చెప్పారు. 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. పులిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు లక్కిరెడ్డి సుబ్బారెడ్డి తల్లి నారాయణమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుబ్బారెడ్డిని పరామర్శించి ఓదార్చరు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ రాష్ట్ర డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ సూదిదేవర అంజయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు బేతపూడి పేరయ్యచౌదరి, సోమేపల్లి సుబ్బయ్య, పాలడుగు చిరంజీవి, గొర్రెముచ్చు ఓబులదాసు, రామాంజనేయులు, తాతపూడి శాంతకుమార్, యరబ్రోలు శ్రీనివాసరెడ్డి, పులిపాడు సర్పంచ్ ముక్కమళ్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు వెంగళరెడ్డి, కుంటా అచ్చరావు, రామానాయక్ పాల్గొన్నారు.

### వీరాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కేపీ పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి శుక్రవారం ఉదయం కంభం రోడ్డులోని నాగులపుట్ట వీరాంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. తల్లిదండ్రులు కేపీ కొండారెడ్డి, సుబ్బమ్మ ఆశీస్సులు తీసుకుని సుమారు 100 వాహనాలతో ర్యాలీగా గిద్దలూరు పర్యటనకు వెళ్లారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవున కాన్వాయ్‌తో పట్టణ వైయస్సార్ సీపీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు నగేష్, బుశెట్టి నాగేశ్వరరావు, షేక్షావలి, బాలసుబ్బారావు తదితరులు వెంటరాగా గిద్దలూరుకు బయలుదేరారు.

### ఘనంగా రామలింగేశ్వర ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలు

కొనకనమిట్ల: మండలంలోని సలనూతల గాజులపల్లి గ్రామంలో గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు జేఎల్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో నవగ్రహ, గణపతి సుబ్రహ్మణ్య, నాగేంద్ర స్వామి, శీతలాదేవి గమిడి దేవతల గ్రామోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కలశ స్థాపనలో ఉభయధాతలుగా ఆలయ కమిటీ నిర్వాహకులు ముప్పా వెంకటరెడ్డి, గ్రామస్తులు కంకణాలు ధరించి హోమాలు, అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఆదివారంతో ప్రతిష్ఠ ఉత్సవాలు ముగుస్తాయని కమిటీ సభ్యులు తెలిపారు.

# చెప్పాడంటే..చేస్తాడంతే!



పాఠశాల కోసం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేస్తున్న బూచేపల్లి

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు మాటిస్తే దాన్ని అమలు చేసి చూపిస్తారని మరోసారి రుజువు చేశారు. మండలంలోని పడమర నాయుడుపాలెం గ్రామానికి పదేళ్ల క్రితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంజూరైంది. ఆ పాఠశాల నిర్మాణానికి అధికారులు, నాయకులు ఇంతవరకు స్థలం చూపలేకపోయారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ బొమ్మనబోయిన మహేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలకు సమస్యను వివరించారు. అడిగిందే తడవుగా బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా పాఠశాలకు అవసరమైన ఎ0.72 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసి ఇచ్చారు. ఆ స్థలానికి సంబంధంచి శుక్రవారం దర్శి సబ్ రిజిస్టరు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసి పాఠశాల సిబ్బందికి అప్పగించారు. ఎన్నో ఏళ్లగా పరిష్కారం కాని సమస్యకు పరిష్కారం లభించటమే కాకుండా గ్రామానికి పాఠశాల నిర్మాణం జరిగి ఆ ప్రాంత విద్యార్థులకు అవసరం తీరినట్లయిందని గ్రామస్తులు, ఆ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బూచేపల్లి కుటుంబం ఏదైనా చెబితే చేస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

బేస్తవారిపేట: మండలంలో ఖాళీగా ఉన్న రెండు వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ పార్వతి తెలిపారు. జేబీకే పురం సచివాలయం పరిధిలో ఓసీ జనరల్, కోనపల్లె సచివాలయం పరిధిలో బీసీ జనరల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నెల 19 దరఖాస్తుకు చివరి తేదీ, ఇంటర్వ్యూలు 21వ తేదీన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# జంకెకు వైఎస్సార్ సీపీ నేతల శుభాకాంక్షలు



జంకె వెంకటరెడ్డిని సత్కరిస్తున్న పొదిలి మండల నాయకులు



జంకెను సన్మానిస్తున్న డైరెక్టర్, నాయకులు

పొదిలి రూరల్/తర్లుపాడు: ఏపీఐఐసీ చైర్మన్‌గా నియమితులైన మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిని ఆయన నివాసంలో శుక్రవారం పొదిలి, తర్లుపాడు మండలంలోని మీర్జపేట, కారుమానిపల్లికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జంకెను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పొదిలి మండల నాయకులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసులు, కొత్తపులి బ్రహ్మారెడ్డి, తాతా సత్యం, పేరం సుభాష్ చంద్ర బోస్‌రెడ్డి, గూడూరి వినోద్,గిరిబాబురెడ్డి, వర్షం ఫిరోజ్, జాకీర్, నారాయణరెడ్డి, గుంటూరి నాగిరెడ్డి, పులిగోర్ల శ్రీనివాసరావు, కోదండరామిరెడ్డి, పొన్నుపాటి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

**జంకెను సన్మానించిన డైరెక్టర్**

పెద్దదోర్నాల: ఏపీఐఐసీ చైర్మన్‌గా నియమితులైన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని జిల్లాకు చెందిన పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాశిం పీరా, పెద్దదోర్నాల సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెన్నా కాశిరెడ్డి, చిన్నదోర్నాల, రామచంద్రకోట సచివాలయ కన్వీనర్‌లు జంకె సుబ్బారెడ్డి, వెన్నా వెంకిరెడ్డి, వై.పాలెం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దూదేకుల మౌలాలీ తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

### అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు



అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం: రథసప్తమి సందర్భంగా శుక్రవారం మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటరులో అన్నదానాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వయకర్త అన్నా రాంబాబు ప్రారంభించారు. రీడింగ్ రూము అధ్యక్ష కార్యదర్శులు బాల సుబ్బారావు, గుంటక సుబ్బారెడ్డి, శాసనాల వీరబ్రహ్మం, నాగెళ్ల వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

### హెచ్ఎం అన్నంరాజుకు సన్మానం

యర్రగొండపాలెం: స్థానిక ఎంపీపీఎస్ (ఎస్టీ) స్కూల్లో పీఎస్ హెచ్ఎంగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అన్నంరాజు మురళీకృష్ణను మండల విద్యాశాఖ శుక్రవారం ఘనంగా సన్మానించింది. అన్నంరాజు అంకిత భావంతో విధులు నిర్వర్తించి అనేక మంది ఆత్మీయులను సంపాదించుకున్నారని, ఆయన వృత్తిపై అంకితభావం, సమయపాలన పాటించే వ్యక్తని ఎంఈఓలు పి.ఆంజనేయులు, మల్లూ నాయక్‌లు అన్నారు. ఉపాధ్యాయులు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

### ఆటో బోల్తా..ముగ్గురికి గాయాలు



సురేష్‌ను వైద్యశాలకు తరలిస్తున్న మొబైల్ పోలీసు, స్థానికులు

పెద్దదోర్నాల: అదుపు తప్పిఆటో బోల్తా పడటంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన గుంటూరు రోడ్డులోని ప్రసాద్ లారీ కాటా వద్ద శుక్రవారం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న నాగార్జునసాగర్ చెందిన బాలకోటమ్మ, షెర్లిన్‌లతో పాటు వారిని బస్సు ఎక్కించేందుకు చుట్టపు చూపుగా ఆటోలో బయల్దేరిన ఐనముక్కలకు చెందిన చరణ్, సురేష్, ఆటోడ్రైవర్ శేషారావులు గాయపడ్డారు. తీవ్ర గాయాలపాలైన చరణ్, బాల కోటమ్మ, సురేష్‌లను మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఎస్సై అంకమరావు కథనం ప్రకారం.. నాగార్జున సాగర్‌కు చెందిన బాలకోటమ్మ, షెర్లిన్‌లు గురువారం ఐనముక్కలలో జరిగిన ఓ శుభాకార్యానికి హాజరయ్యారు. నాగార్జునసాగర్‌కు వెళ్లే క్రమంలో ఓ ఆటోలో ఐనముక్కల నుంచి మండల కేంద్రానికి వచ్చారు. మండల కేంద్రం నుంచి బస్సు వెళ్లి పోవడంతో సమీపంలోని ఓ హోటల్ వద్ద అల్పాహారం కోసం బస్సు ఆగి ఉంటుందని తెలిసి అదే ఆటోలో హోటల్ వద్దకు బయల్దేరారు. లారీ కాటా వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను పోలీస్ మొబైల్ వాహనంలో మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

● వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



నీటి సమస్యపై అధికారులతో చర్చిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: ఎండలు తీవ్రతరం అవుతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, బోర్ల నుంచి నీరు సక్రమంగా రావడం లేదని, దీని వలన తాగు నీటి కోసం నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారికి నీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కారంపై ఆయన చర్చించారు. తీవ్ర నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే నీటి వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి ఆలస్యం అవుతాయనుకుంటే తాను ఆ ఖర్చును భరాయిస్తానన్నారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని, బిల్లులు ఎప్పటికప్పుడు యాప్‌లో అప్‌లోడ్ చేస్తే ఆ బిల్లులు వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నెలకొని ఉన్న నీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, అత్యవసర నిధులు మంజూరు చేయాలని ఆయన్ను కోరుతానని చంద్రశేఖర్ అన్నారు. జలజీవన్ మిషన్ కింద మంజూరయిన పనులు తక్షణమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న పనులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే తన దృష్టికి తీసుకొస్తే ఆ పనులు పూర్తి చేసి ఆ ప్రాంతం వాసులకు నీరు అందేవిధంగా చూస్తానని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా నీటి సమస్య ఉన్న చోట మానవతా దృక్పథంతో అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. మనుషులకే కాకుండా పశువులకు కూడా నీటి అవసరం ఎక్కువగా ఉంటుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. వాటికి కూడా సరిపడా నీరు ఆయా గ్రామాలకు అందించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ నీటి పారుదల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాస్, పెద్దారవీడు ఏఈ నాగరాజు, ఎంపీపీ బెజవాడ గురవయ్య, జెడ్పీటీసీ యేర్వ చలమారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# కొప్పుకొండ ఆలయ అభివృద్ధికి కృషి

● వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



తాటిపర్తికి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న మహిళలు

యర్రగొండపాలెం: స్థానిక కొప్పుకొండ శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. రథసప్తమి సందర్భంగా శుక్రవారం ఆయన కొప్పుకొండ ఎక్కి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1600 అడుగుల ఎత్తున్న స్వామి ఆలయానికి భక్తులు వచ్చి పూజలు చేసుకోవటానికి ఇబ్బందిగా ఉంటుందని, కొండపైకి వాహనాలు రాకపోకలు సాగించటానికి రోడ్డు వెడల్పుకు తక్షణ చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కొండపై ఆలయం వద్ద భక్తులు ప్రశాంతంగా గడిపేందుకు నిర్వాహకులు చేసే అభివృద్ధిలో తాను పాలుపంచుకుంటానని పేర్కొన్నారు. అన్ని విధాలా కొప్పుకొండ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి పరిస్తే సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించింది. మహిళా భక్తులు ఆయనకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, సర్పంచ్‌లు ఆర్.అరుణాబాయి, డి.సుబ్బారెడ్డి, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, రోశిరెడ్డి పాల్గొన్నారు.

### అన్నదానం ప్రారంభం



అన్నదానం ప్రారంభిస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: రథసప్తమి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో భక్తులకోసం అల్పాహారాలు, అన్నాదానాలను ఏర్పాటు చేశారు. ఫెర్టిలైజర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ప్రారంభించారు. స్థానిక అయ్యప్పస్వామి గుడి వద్ద దేవస్థానం చైర్మన్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో, స్వామివారి కల్యాణ సేవాసంఘం, రథసప్తమి సేవా సంఘం, క్లాత్ అండ్ రెడీమేడ్ అసోషియేషన్, ప్రసన్న రామస్వామి దేవస్థానం, వీరాంజనేయ స్వామి ఆలయం, సాయిబాబా మందిరం, వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం, శివాలయంలో అన్నదానం చేశారు. చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఈఓ జి.శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, యక్కలి కాశీవిశ్వనాథం, ఊటుకూరి రామకృష్ణ, రామడుగు రమేష్, కొత్త కృష్ణ, నారాయణం రమేష్, బొగ్గరపు శేషగిరిరావు, బచ్చు జనార్దన్, బొంతల సుధీర్, మందటి మహేశ్వరరెడ్డి, పంబి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలి

దర్శి: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సీపీఐ, సీపీఎం నియోజకవర్గ కార్యదర్శులు ఎం.రమేష్‌బాబు, తాండవ రంగారావులు కోరారు. సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల బంద్‌ను శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. దర్శిలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కరుణానిధి, బీకేఎంయూ జిల్లా నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, సీఐటీయూ నాయకులు ఉప్పు నారాయణ, కల్లూరి చిన్న అంజయ్య, కోటయ్య, బాషా, జాన్ పాల్గొన్నారు.

### దేవుడి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పొదిలి రూరల్: దేవుడు అందరిని చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం రథసప్తమి సందర్భంగా పొదిలిలోని శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఎమ్మెల్యే అన్నా విలేకర్లతో మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సంక్షేమ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరి ఆశీస్సులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయిరాజేశ్వరరావు, రబ్బానీ, గుంటూరు పిచ్చిరెడ్డి, ఉడుముల వరలక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

### విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

యర్రగొండపాలెం: ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఈ అల్లూరయ్య విద్యుత్ సరఫరా తీరును వివరించారు. విద్యార్థులు ప్రత్యక్షంగా విద్యుత్ సబ్ స్టేషన్ పనితీరును, పారిశ్రామిక పరిస్థితులను వీక్షిస్తే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో విజిట్‌ను ఏర్పాటు చేశామని ఆ పాఠశాల హెచ్ఎం కె.రమాదేవి తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ కె.సత్యనారాయణ, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్ ఉపాధ్యాయులు ఎస్.కార్తిక, రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేపీకి ఘన స్వాగతం



బేస్తవారిపేట: ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న సర్పంచ్‌లు



కొమరోలు: ఎమ్మెల్యే కేపీకి ఘన స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గిద్దలూరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళుల అనంతరం మాట్లాడుతున్న కేపీ

గిద్దలూరు: వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తొలిసారిగా శుక్రవారం గిద్దలూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఆయనకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు ఘన స్వాగతం పలికారు.